ఆంధ్రభూమి
చిత్రవిచిత్ర సాంఘిక వార్త
ఆదివారం 1-11-1964

సభతో సభవిప్యతి

డిసెంబరు 31 రాత్రి 12 గంటలు పావులా పెరిగిపోయిన వైల్సులో ఖాన్కర్ నలుసులా కన్పిస్తున్నాడు అతని జీవితంలాగ శాంతి తప్పి వెలుగుతున్న హారికెన్ లాంటరు. బ్రతుకులో గగుర్పాటులకు భయాలకు అతనిగుండె దడుసుకుని యెలా ముకుచుంచు

కథానిక

కుంటుందో దీపకళికకూడా అదేవిధంగా ఆ వైల్సునుచూస్తూ ఒక్కొక్కసారి దడుసుకుంటూ వేస్తుంది రేగిన అట్టు నిద్రలేమితో లోతుకుపోయి అతని వ్యథిత హృదయపు గాథల్ని విడమర్చి చెప్పే కళ్ళు. సంవత్సరాలుగా బ్రతుకు బాటలో వలిగి కుమ్మించినవళ్లు అలాగే ఆ మనస శాంతిలో జాగిశాల్తో కలియ అడుతున్నాడు.

ఈ ఒక్క రాత్రి గడిస్తే రేపటి రోజు పూపిరి పీల్చుకునేందుకు వీలులేని తుణభంగురమైన దినం.

"ఓ....దినం!"

దినం అంతం కాగానే రేపు మీద ఆశ!

ఆ రేపు రాగానే నిరాశ!

బ్రతుకు లక్ష్యం ఏమిటో ఖాన్కర్ తనకళ్ళకాలే అయోమయం నిట్టూర్చాడు. మరు నాటి కన్నుకుని అతని కళ్లు నీళ్లగా మెరుస్తున్నాయి. కష్టానికి తగ్గ ప్రతిఫలం కాకపోయినా అందకారికి ఉపయోగపడ్డ గవర్నమెంట్ తులసీదళంలో మూలకోసున్న నిటి చిక్కు. ఆ నాడు లుకుతుకు మోహపు సంచిపెట్టలోనే అయిదుగురు అమ్మాయిలు. కోట్లులో కళాశాలం ఆకలితో ఆ లోపల్లు రేపటిలోకి మూసుపోయాయి. బ్రతికిపోతాను, బాధలను తగ్గం మర్చిపోతున్నాడు

"ఏమండీ" భార్య పిలుపు తిరిగి యీ లోకంలోని తనింటిలో పడేసింది

"ఊ" సమాధానంగా మూలిగాడు

"రేపు జీతాలొస్తాయిగా" సంతోషంగా కాకపోయినా బాధగా అడగలేదు. రోజూ భర్తను సత్యావినరాల కోసం విధి తప్పక వేధించే స్వరం ఆ గూటల్లో లేదు యెంతో గంభీరంగా అనుభవాలతో నిండినట్టుగా వుంది

భార్యకూడా తన జీతం వచ్చే విషయంలో యింత పేలవంగా మాట్లాడ్డం అతనికి మామూలయిపోయింది. అదే కావలానికొచ్చిన కొత్తలో అయితే తనను మురిపిపోయేవాడు ఆమెకూడా మెరుపులా మెరిసేది అని చనిపోయిన

టి. భూమాదేవి

రోజులు-యిని చావలేక బ్రతుకుతున్న రోజులు.

పక్కలో బిడ్డ ఆకలితో కాబోలు 'కేరే' మన్నాడు గుమాస్తా కొడుకు యెందు కేడ్చిరా లోకం ఆకలితోనమే అంటుంది. రోగిష్టి వెధవా, దరిద్రపు వెధవా అని తల్లిదండ్రులచేత తిట్టిస్తుంది-వాయా తిడతారు. తాము దరిద్రులమనే విషయాన్ని తరణం మర్చిపోతూ-ప్రయత్నంచేస్తూ-అదే గెజిటెడ్ ఆఫీసర్ ముద్దులకొడుకయితే దడుసుకుని యేడ్చాడంటారు. ఆ పాప యేడ్వడంలో కూడా అందాన్ని మూటకడతారు. ఇంకాహోటళ్లలో ఫోటోలు పత్రికలో ప్రచురణలు తీరుతాయి. కన్న తండ్రి. గారాలకూడి అని మురిపిపోయే ఆ కన్నీటిని వెధవాలో ఆస్వాదిస్తారు

"అబ్బా-తాము నిద్రపుంజా యేడుకరోద. వూరుకో వెదుడు కాపేవు" ఖాన్కర్ చిరాగ్గా అన్నాడు. అతనికి "అవన్నీ యెందుకు తిల్చుకుంటారు మీరు మంచివి రెండుజతలు బట్టలు కట్టించుకోండి మీవి మరీ చిరిగిపోయాయి ఇంక అ ప్రాంతాలా నమ్మరు మీద తిర్చుకుందాం

"వాళ్ళన్న తీర్చుకుంటా మనంఅవసరాలు గడుపుకుంటూంటే వాళ్ళూరుకుంటారా సుశీ మన్ని నిముషం కాలు కదపుకోనిస్తారా" బాధగా అన్నాడు

సుశీల మౌనగా నవ్వింది "మనం యెలాగూ అవమరులయిపోయాం అవమానపడ్డం మర్చిపోయాం ఆ రోజుల మరిగిపోయాయి చచ్చి బతుకున్న మన్ని యీ కష్టాలు చింతపర్చగలవంటారా?

"సుశీ నీకు తెలియదు, ఆడదానికి కష్టాలతో కరుడు కట్టిన నీ హృదయం సంఘాన్ని. లోకాన్ని ధిక్కరించాలనుకుంటుంది పోటీగా నిలబడాలనుకుంటుంది వెర్రి ఆవేశంలో వ్యథలో నిజాన్ని మరుగు పెట్టలేం. నిజంగా సంఘం నిన్నవమానపరచడానికి వెనుదియనప్పుడు మనమేం అవమానిస్తాలేవు మౌనంగా రోదిస్తావు తుది శ్వాసకోసం ప్రాకులాడతావు. గౌరవం మనుగులో పుట్టి పెరిగిన మనం అవమానాన్ని తెలిగ్గానయినా అంటలేము మనశక్తి లేదు మంచి చెడూ హృదయం లేకుండా రాతిపలకంతో పెరిగిన వారికే అది సాధ్యపడుతుంది అతని హృదయం యెగసి పడుతోంది కళ్ళు వ్యధను కక్కుకుంటున్నాయి శరీరంలో కత్తులు ప్రవహిస్తున్నాయి.

సుశీలకు యెంత అవుతోవాలనుకున్నా దుఃఖం ఆగలేదు. వదనం మ్లానితమైంది బిగరగా కటలు చంచుకు పమ్మన్న యేడుపును పమిటికొంగుతో అదిమి పట్టింది

"పడుస్తున్నావామళీ" దగ్గరగావచ్చి కన్నీరు తుడిచాడు.

"లేదు" అనాలనుకుంది. కానీ మాటలు నోటిలో విరుగుకుపోయాయి

"సుశీ యీలాంటి నిర్భాగ్యుణ్ణి పెళ్లాడావు నీకు దుఃఖం తప్ప జీవి

(మిగతా 4వ పేజీలో)

క్రిందటి శతాబ్దపు భారత స్వాతంత్ర్య వీరులు

వి. మకరెంకో

భారత దేశానికున్న ఘనమైన సాంస్కృతిక చరిత్ర చాలామంది దూరదేశాల యాత్రికులను ఆకర్షించింది వారు పురాతన దేశాన్ని దాని వైభవాలను సందర్శించడానికి వచ్చేవారు పూర్వకాలంలో ఆ దేశాన్ని సందర్శించినవారు చేసిన వర్ణనలు ఇంకాకాలాలా మందిని భారత దేశాన్ని చూసేటట్లు ఉత్తేజపర్చాయి భారత విద్యార్థియన పేర్కొన్న మినయెవ్ 1874-1881 సంవత్సరాల మధ్య మూడుసారు భారత దేశాన్ని సందర్శించాడు. భారత విద్యార్థియన పేర అయిన ఆ రష్యన్ ప్రముఖుడు ఆ కాలంలో భారతదేశంలో జరిగే పరిణామాలను అత్యంత శ్రద్ధతో పరిశీలించాడు భారత దేశపు సాంఘిక సాంస్కృతిక జీవితంపై అద్భుతమైన ప్రభావం కలిగించిన సంఘ సంస్కరణోద్యమం 19వ శతాబ్దంలో భారతీయ విద్యార్థియనం చేసే రష్యనులను ఆకర్షించింది

భారతీయ వయాలపైన చరిత్రపైన సోవియట్ యూనియన్‌లోనున్న సాహిత్యంలో బెంగాల్‌లో బ్రహ్మసమాజం పరమహంస సభ, ప్రార్థన సమాజం, మహారాష్ట్రంలోని దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీ మొదలైనవి ఉత్తరహిందూ దేశంలోను ఎక్కడ ప్రాంతంలోను వున్న ఆర్యసమాజం భారతదేశంలో కేగాక ఇతర దేశాలకు కూడా వ్యాపించిన రామకృష్ణ మిషన్, దక్షిణ భారతంలోని అభ్యుదయ ప్రచారక సభ లైన వివేకానందసభ మొదలైన సంస్థలను గురించి లోతైంత పరిశీలనం వుంది ఈ సంస్థలన్నీకూడా సాంఘిక వ్యవస్థను మార్చడానికి సాంఘిక దురాచారాలను తొలగించడానికి, ప్రజలంత దృక్పథాన్ని, భారతీయుల్లో తరతరాలుగా వున్న మత భావాలను సంప్రదాయాలను మార్చడానికి మరుగైన పోరాటం సాగించాయి

మహాదేవ గోవిందరానడే ప్రాబల్యం కలిగిన ప్రార్థన సమాజం అయ్యనతరువాత స్థాపించబడిన దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీలు మహారాష్ట్రుల విద్యా విధానంపై ప్రభావాన్ని కలిగించాయని చెప్పవచ్చు నన్నీ విధాలా మహారాష్ట్రులకు సేవ శాసనిసోవియట్ భారత విద్యార్థియనం చేసే రష్యనులు ఆకర్షించింది

భారతీయ వయాలపైన చరిత్రపైన సోవియట్ యూనియన్‌లోనున్న సాహిత్యంలో బెంగాల్‌లో బ్రహ్మసమాజం పరమహంస సభ, ప్రార్థన సమాజం, మహారాష్ట్రంలోని దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీ మొదలైనవి ఉత్తరహిందూ దేశంలోను ఎక్కడ ప్రాంతంలోను వున్న ఆర్యసమాజం భారతదేశంలో కేగాక ఇతర దేశాలకు కూడా వ్యాపించిన రామకృష్ణ మిషన్, దక్షిణ భారతంలోని అభ్యుదయ ప్రచారక సభ లైన వివేకానందసభ మొదలైన సంస్థలను గురించి లోతైంత పరిశీలనం వుంది ఈ సంస్థలన్నీకూడా సాంఘిక వ్యవస్థను మార్చడానికి సాంఘిక దురాచారాలను తొలగించడానికి, ప్రజలంత దృక్పథాన్ని, భారతీయుల్లో తరతరాలుగా వున్న మత భావాలను సంప్రదాయాలను మార్చడానికి మరుగైన పోరాటం సాగించాయి

మహారాష్ట్రులు నాటకాలకు కర్తలలో ఒకడు తిలక్ వినాయక పావల్కార్, కీల్కార్ లాంటి ప్రముఖ రచయితలతోపాటు సనాతన ప్రాముఖుడిక విద్యార్థి రచయితలలోనికి చెందినవాడు మరాఠీ సాంప్రదాయతో సహా వివిధ భారతీయ భాషలపై పేరు మోసిన పండితులు ఆధునికులు పెక్కిన పథకాలలో ఆ ప్రముఖుని పేరు ఒక గౌరవ స్థానాన్ని ఆక్రమించింది

అభినవ శివాజీ అని అభివర్ణించబడినవాడు దేవ బల్వంత్ ఫాడ్కే. 19వ శతాబ్దపు మహారాష్ట్ర చరిత్రవ్యాపారానే గాక, మినయెవ్ చూసిన యాత్రాదిన చర్యపు సకాల ద్వారాకూడ రష్యనులకు పరిచయమవుతుంది.

ఫాడ్కేనుగురించి మినయెవ్ స్మృతులు

1879లో బొంబాయి రాష్ట్రంలో రైతుల తిరుగుబాటును అణచివేసి స్వతంత్ర మహారాష్ట్ర నిర్మాణాన్ని ఇచ్చినవి ఫాడ్కేను గురించి తెలుసుకోవడంలో ఐ మినయెవ్ అతి అంత శ్రద్ధవహించాడు ఫాడ్కే గొప్ప విరుడు. పీడితప్రజల హక్కులను కాపాడడానికి పోరాడాడు మినయెవ్ 1881 లో రెండవసారి బొంబాయి నగరాన్ని సందర్శించి నప్పుడు అంతకు కొద్దివారాల క్రితమే జరిగిన ప్రఖ్యాత పూనా విచారణలో బ్రిటిష్ ప్రభుత్వం ఫాడ్కేకు యావజ్జీవ శిక్ష విధించి అండమాను దీవులకు పంపించింది ఆ విరుని చూసి మహారాష్ట్రుల శ్రేయస్సు విషయంలో ఆయనకున్న శ్రద్ధాసక్తులను చూసి మినయెవ్ ఎంతో ముగ్ధుడయాడు

మినయెవ్ తన డైరీలో యీ ప్రఖ్యాత ఎరుపు "వ్రాయబడిన ఉన్నతమైన ఆశయాల"ను గురించి రాశాడు. ఫాడ్కే జీవితచరిత్ర ఆ డైరీ. పూనా విచారణనుగురించి ఆయన రాసిన వర్ణన ఆయన వ్యక్తిగత గ్రంథాలయంలో ఇంకా భద్రపరచబడి వున్నాయి పూనా విచారణకు పోలైనవారు "ఫాడ్కే చిరస్థాయి అగుగాక" అని కేకలు పెట్టారనిమినయెవ్ తన డైరీలో వ్రాశాడు

వీరుడైన యీ మహారాష్ట్రవుడుని గురించి భారతీయులే మనకుంటుంటారో కూడ మినయెవ్ తెలుసుకోవలోరాడు. వాసుదేవ్ ఫాడ్కే జీవిత చరిత్రను. ప్రముఖ పండితుడు, జాతీయవాది అయిన శాశీబాబ్ తెలాంగ్ నుండి అయన సేకరించాడు. పూనాలోని దక్కన్ కాలేజి విద్యార్థులు ఆ వీరునిపట్ల తమభక్తి గౌరవాలను ప్రదర్శించారు ఒక విద్యార్థి, ఫాడ్కే ఫొటోను తన ఆల్బమ్‌లో పెట్టుకున్నాడు. అప్పుడు యువకుడైన, బాలగంగాధర తిలక్‌ను పూనా మినయెవ్ కలుసుకున్నాడు అప్పుడాయన పూనాలో ఉపాధ్యాయుడుగాను, "దక్కన్ స్టార్" అనే పత్రికకు సంపాదకుడుగాను పనిచేస్తున్నాడు. తాను ఫాడ్కేకు వున్నహితవరకు కూడా ఆ కేసులో ముద్దాయిగా తేల్చారని తిలక్. మినయెవ్‌తో చెప్పాడు మహారాష్ట్రుల లోను యావత్ భారత ప్రజలలోనూ కలిగిన చైతన్యాన్ని స్వాతంత్ర్యేచ్ఛను, వలస పరిపాలన వల్ల అణచివేస్తున్న గురించిది మినయెవ్ డైరీలు తెలియజేస్తాయి.



21 సంవత్సరాలవాటి మాట

యుద్ధకాలంలో టైర్లు దొరకకపోవడంతో తన లారీ సర్వీసు మూలబడినందుకు కొన్ని వారాలుగా దిగులుపడుతూన్న తండ్రిని ఆందోళనతో గమనిస్తున్నాడీ కుర్రవాడు. ఆపైన, ఒకరోజు సాయంకాలం తండ్రి టైర్లు తీసుకొని సంతోషంగా ఇంటికి రావటం చూశాడు. ఒక్కొక్క లారీకి మళ్ళీ ప్రాణం వస్తూన్నట్టున్న ఆ సంఘటన అతని జీవితంలో అత్యానందకరమైనది. ఈవాడు ఒకడొక పెద్ద లారీ సర్వీసుకి మేనేజరు; మా వాడుక దారులలో అత్యుత్సాహవంతులలో అతడొకడు. కారణం, 21 ఏళ్ళ క్రిందట అతని తండ్రి తీసుకువచ్చిన ఆ టైర్లు మా కొత్త ఫాక్టరీలో మొట్ట మొదటిసారిగా రీట్రెడ్ చేసిన టైర్లలోనివి.

1943, ప్రపంచ యుద్ధం ముమ్మరంగా సాగుతూన్న రోజులు. టైర్లు దొరకక ఎన్నో లారీ, బస్ సర్వీసులు పూర్తిగా నిలిపివేయవలసిన ప్రమాదస్థితిలో ఉన్నాయి. మా మిత్రుడొకాయన అన్నాడు: "మీరు రీట్రెడింగ్ సర్వీసు ప్రారంభించకూడదూ? అత్యవసరమైన సర్వీసులు నిలిచిపోకుండా తోడ్పడిన వారవుతారు." "అద్భుతమైన సూచన!" అనుకున్నాము. ఆనాడే ఇండియాలో శాస్త్రీయ పద్ధతులపై రీట్రెడింగ్‌కి ప్రారంభం.

1945 లో యుద్ధం ముగిసింది. కాని, టైర్ల కొరతమాత్రం అపైన దాదాపుకాలంవరకు ఉన్నది. డొడ్డు రవాణా సర్వీసులవారు, కార్ల యజమానులు, శాస్త్రీయ పద్ధతులపై టైర్ల రీట్రెడింగ్ ఎంత లాభదాయకమైనదీ క్రమంగా గ్రహించారు. ఆపైన కొన్ని సంవత్సరాలలో మేము ఐదు లక్షల టైర్లకుపైగా రీట్రెడింగ్ చేశాము. మా రీట్రెడ్ టైర్లకు గిరాకీ హెచ్చినకొద్దీ మా వాడుక దార్ల సౌకర్యంకోసం దక్షిణదేశంలో వివిధ ప్రాంతాలలో మా శాఖలు ఏర్పాటుచేశాం.

ఈనాడు టైర్ల కొరతలేదు. అయినా మా రీట్రెడ్ టైర్లకు ఎప్పటిలాగే మంచి గిరాకి ఉంది. కారు వాడకపు ఖర్చులు తగ్గించుకోటానికి శాస్త్రీయ పద్ధతులపై రీట్రెడింగ్ మంచి ఉపాయం అయింది. మా వాడుక దారుల అభిమానంవల్ల సుందరం ఇండస్ట్రీస్ నేడు భారతదేశంలోని రీట్రెడింగ్ సంస్థ లన్నింటిలోకి విస్తృతమైనది అయినందుకు మేము గర్విస్తున్నాము.

సం.రం.	రీట్రెడ్ టైర్ల సంఖ్య
1955	21,539
1957	33,402
1959	38,730
1961	58,738
1963	66,273

TVS

సుందరం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్

మదురై - మద్రాసు - కోయంబత్తూరు - బెంగుళూరు - తిరుపతి - నీలకొండాపురం.
(టి.వి.ఎస్. సంస్థలకుచెందిన సభ్యులు)

మీకు తక్కువ ఖర్చులతో సమర్థమైన రవాణా సౌకర్యాలు కలిగించటానికి రవాణాసర్వీసుల వారికి తోడ్పడటంద్వారా టి.వి.ఎస్. మీకు సేవచేస్తూంది

నభూతో నభవిష్యతి

(శివ జీవరువాయి)

తంలో మరేం యివ్వలేకపోయాను "

అలాగే అతని పోటనితన చేతోమూసింది సుశీల ఆమాటలు వినలేక కన్నీరు తుడచుకుంది

"సుశీ!" అన్నాడు చీకట్లో తలవిమురుతూ.

"లొత్తిగా చూడు యెలావున్నావో! వస్తూ. పిల్లల్ని పాకడంతప్ప నీవళ్ళు చూసుకంటున్నావా ? నీకు సరైన చీరలు కూడా కొనలేకపోతున్నా "

"ఏమిటండి అమాటలు! ముందు మీకు కావల్సినవేవో అచ్చుకోండి మీ రేమో బయటకు వెళ్లేవారు. మీరూ పిల్లలు కిలాసాగా వుంటేవే చేసంతోషపడేది "

"సుశీ!" నువెప్పుడూ నాసుఖంకోసమే ప్రాకులాడతావు ఆ ఎటనుంచీ నీకుంచి తనంతోనే వస్తున్నింత బాధ్యత నేసాన్ - ప్రేమిస్తున్నావు

వూరుకోండి! ఇప్పటికే పొద్దుపోయింది తిరిగి పుదయమేలేవ లిగా!

భాస్కర్ ముగించ వలసిన భాగిశాలు తొందరగా చూసుకంటున్నాడు సుశీల ఏలవాణ్ణి పొదిని పట్టుకుని నిద్రపోయింది భాస్కర్ ఆ చిన్న శాంతితో యర్థం ముగించి పక్కమీదకువాలాడు సుశీల-తను -ముగ్గురు ఎలలు ఆ పాటి సుశీలకు యీ సుశీలకు యెంతో తేడా కన్పిస్తోంది ఎంతో నిండుగా పువ్వులు తొడిగిన లతలా కళకళ్లాడుతూవుండేది తన్ని వివాహం చేసుకుని యిలా మోడులా మారిపోయింది సుశీల శాపంలా మరొకరయితే తను జీవితంలో యీ సుఖానికి కూడా దూరమయ్యేవాడనిచెప్పుకుని బ్రతుకు అనిపిస్తుంది యేం చెయ్యలేని సితితో గిలగిల్లాడుతూంటే "వాది" అనే స్వార్థం విడిచి తన వగలు యిచ్చింది కానీ తను సుశీలకు లోటు చేస్తూనే వున్నాడు స్త్రీ అయిన ఆమెకు కోరికలు వుండవా? కానీ తన స్థితిని గురించి తనలోటునుకన్నింకుంటూ చేస్తోంది తన భావాలకు చేతలకు చేయూతనిస్తూ తనతోనే వంత పాడుతుంది విషాద గీతికలని వెగటు చెందదు: సంతోష తరంగాలని తేలిపడదు ఈ మూలంగా చూస్తే తను సుశీలపట్ల ఋణ పేమదుగానే కన్పిస్తాడు

రేపు జీవితం బాగానే సుశీలకు చీరలు కొనాలి పాపం! మురికి పోతుంది, ఖర్చుల్లో యిని కూడా యెందుకంటుంది పెద్దాడికి రెండు జతలు బట్టలు కుట్టించి బల్లో తిరిగి పేర్పించాలి. నాపాట! జీవం కట్టని మూలంగా తనని మార్కులకు కానివ్వడం లేదని వాడికేం తెలుసు? కుర్రాడికి రబ్బరు బనీను కర్ర గుర్రం నవ్వుకున్నాడు వాటి తలంపు జ్ఞాన కం కావడంలో తనా బట్టలు కుట్టించుకోవాలి యెంత కష్టపుకున్నా బ్రతుకులో చిరిగుల్లా యివీ పైకి యెగతన్నుతూనే వున్నాయి కొన్నాళ్లైనే తను కొత్తదొరని పాత వాటిని విదులబ్రతుంటాడు కానీ జీతంలో చిటుగుల్నీ అతుకుల్నీ సుఖభరంగా యెలా మాయ జూపాలో తనను తెలియడం లేదు యేమాటకైనా తన బ్రతుకు కొత్త బట్టలమారుతుందా? అలకారు జిగిమీలా ఆ పండ పనుదాయంతో మాతన రంగాల్ని నిత్య మాతన రంగ వల్లుల్ని తన బ్రతుకుమీద చిత్రించుకుంటూనా? ఈ గుహాస్తా జీవితంలో అవి తను పొందించగలడా? అతని కృతుకు అలాటు వచ్చేలోపలే అతను నిద్రలో మునిగిపోయాడు లేవట్లయితే యేం అలాటు పని వుండేవాడో!!!

* * *

కారికు ! సాయంత్రం 6 గంటలు.

అందరికీ జీతాలు ముట్టాయి. తనకు మ్ముట్టనని అరవై రూపాయిలు. భాస్కర్ ఆఫీసుకుం బయలుదేరాడు. ఆతో వగం నిండనక్కు తొడుమీద తనలాంటి గు స్థాల్ని దూసిస్తున్నాయి. అందరికీ తనలాగే యిన్ని ఖర్చు ఇంటాయా ఇన్ని అవస్థుంటాయా? కాని పైకి నిండుకుండలా, పుటాలేం! యిదంతా యెందుకు? యింటిలో వ్యధిల్నీ ఖాధిల్నీ ఆకల్నీ చిరునవ్వుతో కప్పి పుచ్చుకుని తిగడం యెందుకో! పలుగురితో ఆడపిల్ల పంతోపించేమనిషి ఆ పలుగురిలు దే తనలోటుమూ, దుర్భలత్వాన్ని ప్రదర్శించడం!! లోకం అవ నిస్తుందని లేక లుగుపెడుట హీన గా కన్పడ్డం యిసంగేళో!!!

భాస్కర్రావు రూ"తల్లో కాళ్ళలో శరీరంలో పడుగులపర్వం— వెను తిరిగి చిలు జ్ఞాపకం ఇంచయ్యమాని, తన కష్టంలో పాలుపంచుకోవడానికి ఆఫీసు పిరికూ తనస్థు లకాయంతో వడి పోల్చాడు.

"ఎన్ని ! ఈపుళకు పలికావయ్యా— అరిచీ అరచి ఆయాసమొచ్చింది" :లి కాడుతు బిలు తనకేలా వినబడుతుంది. తను మరోలోకంలో తేనుకుపోయే ప్రథమ పోలీ సంయెక్క లొయ్యాడు

"పరధ్యానంగా వుండిపోయాను క్షమించండి" అన్నాడు గొరవాన్ని నింపుకుని

"క్షమించండి యెందుకు లెండి ? మీరే నన్ను మన్నించి యీసారయినా రెండు వెల్లిక్కలిపి మొత్తం యింటద్దెయి స్తారనిరిజా కూడా కట్టేంతుకు వచ్చాను "

భాస్కర్ ఆకల్ని గుండెతో నహితంగా యెవరో పిండినట్లయింది అందమైన ప్రకృతివుంది చూద్దాము రమ్మని

శిఖరాగ్రముపైకి తీసికెళ్ళి యిక నీవారి యిరని గుడురిమిశయంకరనైనలోయలోకి వేలు పెట్టి చూపితేఎలావుంటుంది?

భాస్కర్ మెల్లగా తేసుకున్నాడు. "చూడండి రామయ్యగారూ! పెద్దబ్బాయిని బళ్ళో తేర్పించాలి రెండోబాడికి జ్వరం కాసింది ఇంకా యీ రోజుకు కావలసిన అవరాలు కొనాలి దయుంచి వచ్చేనెల నిర్దుబాటు చేస్తానని మీతో ముందుగానే చెప్పాలనుకున్నా కాని..... ...."

రామయ్యగారు కర్రబొమ్మ అయిపోయాడు. కనుగుడు కదిలికలేక గుజుకుపెలయ్యాయి

"ఏమిటి-యింకా రెండు నెల్లదీ కాకుండా మూడోరికూడా బళాయి పెడతావా? యెక్కడి మర్యాదయ్యా! మా ఖర్చు లెవడు చూసాడు? - అవిడకో నిర్వంగా వుండిట ఇంజతనుయివ్వింపాలి. అబ్బాయి కాలేజిఫీజు మంచిగా వుంటే మనుష్యంకు మంత తేలిక" పడగడం మొదలుపెట్టాడు

"అది కాదండి! యీ ఒక్కనెలా ఆగితే వచ్చేనెల యీరోజున మీ కాకీ మొత్తం....

ఆయన కారామండలం లేచిపోయాడు. "చూడబ్బాయ్! యేదో తక్కువ జీతగాడివని కనికరించి యిన్ని రోజులు ఆగాను ఖచ్చితపు మనిషి, ఖచ్చితం కోసమే మొదట భార్యను వదిలేశా తెలిసించా? అంత అదే చ్చుకోలేనివాడివి పెళ్ళాం బిడ్డలతో యే పత్రంలో మహాళాకేయ లేక పోయావ? వేషం వట్టనే కట్టలేదు ఆ యిళ్లు కష్టపడి తిండికూడా తినకుండా కట్టాను. నువ్వేమో ఆ ఖంగా అద్దివ్యకుండా ఉండాలనుకంటున్నావు. అదేం కుదరదు యిస్తే ఆ ద్దివ్వు. లేదా వెంటనే ఖాళీచెయ్యి "

భాస్కర్ ఖన్నుడయిపోయాడు. ఆయన తన పరిస్థితిని అవగాహన చేసుకోలేకపోయాడు, తనకే తనస్థితి అయోమయంగావుంది. "రామయ్యగారూ! యిని చేతులుకావు కాళ్ళు. యిరిగో యీరెండు అద్దె మిగిలాది వెలమధ్యలో పర్దుకా" దయన వైపు చూడకుండా యిరవై రూపాయలు చేతిలో పెట్టాడు.

"ఇదేమిటయ్యా! రెన్నెల్లకి తిరిగి బకాయా? చూడబ్బాయ్! పదిహేనవ తారీఖులోగా అద్దె అంకా యిస్తేనే యిచ్చావు—తెలివిలేదా....." కోపంగా వెళ్లిపోయాడు

కూర్చుంటోకి మూస్తూ నడక పాగిం చాడు రెండు కాళ్ళ యంత్రం భాస్కర్

ఏడు గంటలయింది. వెలరోజులకు చాలీచాలని వియ్యం, ఆ పం పూర్తి అవాలు, ఒకేక్క పొలడబ్బా. ఆకా వీప్పరామెంట్లతో యింటికి వచ్చాడు భాస్కర్.

అతని ఊహలు తోకపు పరిధుల్ని దాటిపోయాయి. రామగాడి గుర్రం సత్యం బడితీతం. పువ్వులు, తనకూ మళికు పిల్లలకూ బట్టలూ అన్నీ ఖరీదు చెయ్యాలనుకున్నాడు నిన్నటి రోజు. ఇంటికి వచ్చిందిరోజులాగే రేపటిరోజు ఊహించి పుల్ని తల్పిల్ల యాడు నిన్న. అన్నీ నీటిబుడగల్లా కలిపోయాయి నేడు.

"అమ్మా! నాన్న...." రామగాడు రిజా దగ్గరకు పరుగెత్తుకొచ్చాడు అన్ని యింట్లోకి వెళాయి. అందరి చూపులు అతని మీదే కేంద్రీకరించి వున్నాయి ఆక్షణంలో అతనొక బిందువు. అతనిగుండా పరుగుతీసే రేఖలు కాళ్ళా, పిల్లలు. ఇంటిలోని యెనిమిదికళ్ళు కొడిలాలుస్తున్న ఆశతో సంతృప్తిని వెతుకుతున్నాయి

"నాన్నా, నా గుర్రం, పిప్పరమెంట్లు తేలేదేం?" రామం అరిచ ఆశతో వచ్చే దుఃఖంతో అడిగాడు

"ఇదిగో, కాబూ పిప్పరమెంట్లు గుర్రాలు అయిపోయాయిట రేపు కొనుక్కుందాం" అన్నాడు భాస్కర్ సముదాయింపలేని స్వరంతో. పిప్పరమెంట్లు దూరంగా పోయాయి, వాకి యేడుపు గదంతా నిండిపోయింది.

సుశీల సముదాయించడం మొదలుపెట్టింది.

"నాపు స్థితాలు తెల్సాకా బాధ్యా రేపు స్కూల్లో జేరిస్తానన్నావుకదా" మరింత పేరించే జ్ఞాపకం.

అతనేం ఆలోచిస్తుగండు కిటికీలోంచి నన్నగా వెలుగుతున్న చంద్రుణ్ణి చూసున్నాడు అతనూ తనలాగే కళకలా మిగిలాడు. తల్లి అంది "రేపు మంచిగిశాడు గోపీ మంచిరోజు చూచి స్కూలుకు పెట్టవుగానిలే. అప్పుడు కొంటాడు....యేంకాబూ"సముదాయించింది

"రేపు మంచిదిటమ్మా కాళ్ళ చంద్రుడు వెడుతున్నాడు"

"నీకు మంచిదికాదు కే చెప్పినట్టు వినుకు"అంది గడపదాటుతూ నెమ్మదిగా

పడుతూనే పిల్లలు అన్నం తిన్నారు భాస్కర్ కంచంలోకి చూస్తూనే కెలుకుతూ కోంచేసి త్వరగా లేచిపోయాడు ఆ చిన్న దీపంలో ఆ గృహిణి కూడా అంత తినివుంటుందని యెవరికి తెలుస్తుంది

పిల్లలు నిద్రపోయారు. అతను అలా కుర్చీలోనే కూర్చుని ఆలోచిస్తున్నాడు సుశీల భర్తకు పక్కన పరిచింది

"పడుకోండి యేమిటాలోచిస్తున్నారు"

"యేంలేదు సుశీ—నిద్రపుకు సు గురించి"

"దానిగురించి ఆలోచించనవసరం లేదులెండి ఆలోచించనొద్దే మరింత కష్టాలా కన్పిస్తుంది "

"సుశీ" నిర్లిప్తతతో అన్నాడు

దగ్గరగావచ్చి పక్కనే కూర్చుంది

" నిటండి పాడుఆలోచన్లు ఈరోజు సాధిగా పోయాం! చింతించే బదులు రేపటిరోజు సుముఖంగా ఉహించుకుంటే మనలాంటవాళ్లు నెలకొంగాలాలం దద్దంగా వుండవచ్చు అంతగా నిబ్రతికుకు భవిష్యత్తుని చిదిరగా స్పష్టియకుంటే నవం భీరు అయిపోతాం. తుణకాలం కాలాంతరాలు కోలేం అన్నీ తెలుసుండి యేమిటండి పిరితనం—ధైర్యంగావుండండి"ప్రక్కగా తిరిగింది. ఆమె ముఖాన్ని నీకు ఆవరించింది

"నాకు తెలుసు సుశీ నే ధైర్యంగా వుండడంకోసం యిన్నిబుర్లు చపుతున్నావు పిలల పనికోర్కెల్ని తీర్చలేని అ మర్దుణయ్యాను నిన్ను బ్రతుకంతా నా ఖాళీకు దూరంచేశాను నీకు జీవితేచ్ఛ కలిగించట్టుచున్నాను నిన్ను వూహించిన కలలు యీరోజున కరిగి విరిగిపోతున్నాయి భవిష్యత్ బంగారుగా వుంటుందని యెలా అనుకోమంటావు అన్యాతం నోటితో చెప్పమన్నమనస్సును మభ్యపెట్టలేం సుశీ మన బ్రతుక్కి రేపనేది అసలు వుండదని పిస్తోంది" మనసుచీట్లో అతని కళ్లు పేలవంగా కదిలాయి

సుశీల భర్తను సముదాయిస్తూ అంది గంభీరంగా"చూడండి నా మాట వినే మీ రిపేమీ మనసుకు కానివ కండి కుళాళ్ళకు కోరికలేమిటి చెప్పండి కాపేవు ఆడిస్తే మర్చిపోతారు మన మాటాడుకోలా మీరూ నేనూ ఒకే కాళ్ళాటలో పడుతున్నంత కాలం మన జీవితాల కేలోటూ వుండదని నాకెవరో చెపుతున్నట్టుంది. కాని మీ రేమో భీరువయి భయపడుతున్నారు మంచి రోజులు ముందుగా వున్నాయనుకుంటే ఆత్మ తృప్తి ఈ కపాల్ని తుణకాలుగా భావించవచ్చు" ధైర్యంగా చెపుతోంది ఆణికే కంఠంతో సుశీల

"మంచిరోజులు వున్నాయంటావా సుశీ. రేపనేది లేదనుకున్న నా మనస్సు భవిష్యత్తులో బంగారు కలలెలా కనేది" నిస్పృహతో అన్నాడు భాస్కర్.

చిట్టా యేదో ఆత్మమయిన టుగు సుశీల గంభీరంగా నవ్వింది కంఠాన్ని అదిమిపట్టి కప్పుసాగింది

సన్నటి ఆ ఆ రేపటి రోజు యీవేగా మీ భయానికి భీతి కారణం వాటిని మర్చి పోగిలిగినాడు మనసే కష్టాలూ కలించలేవు. యే వ్యధికూ మనం వ్యాధియాలు ప్రతిధ్వనించవు మనకు నిన్న లేదు-రేపనేది అసలేలేదు-వున్నది ఈ రోజే. సుశీ " అర్థం కాకుండా చిన్న కేకపెట్టాడు భాస్కర్ సుశీల గొప్పపితో నవ్వింది ఆ నవ్వు యెతోజ్ఞాన దాయకంగా వుంది అనుభవాలు నేర్పుతుంది

"చూడండి మనకు కష్టాలు లేవు మనం బ్రతికున్న రోజుతో బతికే మనుష్యులం మాత్రమే మనం యికఅనందోత్సాహాలతో సాగిపోదాం గడిచిన వాటిని విస్మరిదాం రాబోయే వాటి తలంపు వదిలి కెటాలి ఆవాడే మనలాంటి వాళ్ళు ఆరోగ్యంగా జీవించగల్గుతారా "

"సుశీ" అన్నాడు భాస్కర్, ఆతని కళ్ళు కాంతి తప్తాలయ్యాయి.

"నవ్వండి మన పిల్లల్ని చూడండి" అంటూ భర్తను లేవదీసింది సుశీల నిద్రపోతున్న ఆ చిన్న పిల్లల్ని గాఢ సంతృప్తితో సంతోషపూరిత వదనాలతో ముద్దాడారు ఆ దంపతులు

"బతకంకా బానివలైనా గుడి పెల్లో కాపురమైనా; ఆ సు రా గ ము నిండినయిలే చల్లనియిల్లు మాచల్లని యిల్లు" అనే సినిమా పాట యేదో భాస్కర్కు గుర్తుకొచ్చింది ఆక్షణంలో

అమెరికన్ రచయిత విలియమ్ ఫాక్నర్

"మానవునికి పతనావస్థ వస్తుందని నేనంగీకరించను మానవుడుతన స్థితిని చిరస్థాయిగా నిలబెట్టుకోగలడు. అంతేకాదు, మానవునికన్నా ప్రబలంగా ఉంటుంది.... గతంలో మానవుని ప్రతిభకు కారణాలైన ఉదాత్తత, ధైర్య స్థైర్యాలు గౌరవం, ఆశ, ప్రతిష్ఠ,అనుకంప, దయ, త్యాగగుణాలను ప్రేరేపించి, అతనిలో ప్రోత్సాహం కల్గించటం రచయితలకు అప్పించిన మహోన్నత కార్యం."

ఆధునిక అమెరికన్ మహా రచయితలలో ఒకరైన విలియం ఫాక్నర్ సిద్ధాంతం క్లుప్తంగా ఇది బహుశా నేటి అమెరికన్ నవలా రచయితలలో ఉత్తముడనగు ఈయనకు 1950 లో నోబెల్

హార్నిమ్రన్ మాలిక్

బహుమానం (సాహిత్యం) వచ్చినప్పుడు దానిని స్వీకరిస్తూ ఫాక్నర్ పై విధంగా తన సిద్ధాంతాన్ని వివరించారు.

మానవునిలో అయనకు గల ఈపరమ విశ్వాసం, మానవుని గుణ విశేషాల ప్రేరణ, నిరవధిక ఉద్యమం, ఆయన రచనల్లో కనపడతాయి. ఆయన గద్య రచన సంక్లిష్టంగా ఉన్నా, అత్యంత శక్తి సౌందర్యాలు కలవి. ఇదే ఆయనకు రచయితగావిశిష్టత గడించిపెట్టింది. గొప్ప అమెరికన్ రచయిత మాత్రమే కాదు, ఆంగ్ల సాహిత్య క్షేత్రంలో అమరులైన వారిలో ఆయనొకరు.

ఫాక్నర్ 1897 లో మిసిసిపీ రాష్ట్రంలో న్యూ అల్బనీలో జన్మించారు ఈయన తాత ముత్తాతల కాలం నుంచి కూడా విరికుటుంబానికి రాష్ట్ర ప్రజాహిత జీవితంతో సన్నిహిత సంబంధం ఉంది. ఈయన రచనలలోని అనేక పాత్రలు స్వీయ వంశ చరిత్రలో నుంచి గ్రహించినట్టివే.

అమెరికన్ దక్షిణప్రాంతం ఆయనకు భౌతికంగానూ, ఆధ్యాత్మికంగానూ కూడా ఆవాసమైంది ఆ ప్రాంతం అను భవించిన దారుణ విషాద పరిస్థితులు ఆయన హృదయంలో ఎప్పుడూ పురుగులా తొలుస్తుండేవి. అంతర్యుద్ధ విషాదం, దక్షిణాది లొంగుబాటు, ఆ ఓటమితో అవకాశవాదులు పైకి వచ్చి, పాత సంపన్నకుటుంబాలు చితికిపోవటం ఇవన్నీ ఆయనకు సంతాపకారణాలైనాయి.

దక్షిణాది కానివత్వంవల్ల పడిన మచ్చ ఎంత తీవ్రమైనదో ఆయనకు తెలుసు నీగ్రో వ్యక్తిత్వాన్నిగుర్తించి వారూ శ్వేత జాతీయులలో సమానులే నని గుర్తించినప్పుడే ఈ మచ్చ మాసిపోతుందని ఆయన భావం ఇది చట్టాలలో జరిగితే కాదనని, అందరి హృదయాలలోనూ అటువంటి గుర్తింపు రావాలనీ ఆయన నమ్మకం

తన ప్రజలను గురించి ఆయనకు తెలుసు. వారిజీవితానలలో భయాలు, వారి ధైర్య సాహసాలు, ఔచిత్యాలు ఏమిటో ఆయనకు తెలుసు తనజన్మస్థల సృష్టిలో రాగ, ద్వేషాలు ఆగ్రహాలు గొడవలు మేళవించారు. అందుకే ఆ పాత్రలు స్పష్టంగా, మరపురానివిగా ఉంటాయి. హాటలోని వ్యక్తిత్వాలు పాఠకుల హృదయాలలో మాయని ముద్రవేస్తుంది కొన్ని సందర్భాలలో వాటి చర్యలూ, పరుష సంభాషణలూ చాలా విద్వేషరణిలో ఉంటాయి.

"అబ్సాలమ్, అబ్సాలమ్" అనే రచనలో క్వీన్ అనే ఒక కెనడాదేశీయుడు అమెరికా దక్షిణాదిప్రాంత వ్యక్తి నొకర్ని కొన్ని ప్రశ్నలు అడుగుతాడు. "దక్షిణాది ఎట్లా ఉంటుంది అప్రాంతం గురించి కొంచెం చెబుతారా? అక్కడేమి చేస్తారు? అక్కడ పాకెందుకు ఉంటున్నట్లు?" అని అడుగుతాడు, ఈ ప్రశ్నలకు ఫాక్నర్ ఈ నవలలో జవాబు లిస్తాడు.

ఫాక్నర్ కానివత్వానికి తొలి నవలకు అవనిగా 'యాక్నపటూఫా కౌంటీ' అంటూ ఒకటి సృష్టించాడు దీని విస్తీర్ణం 24,00 చదరపుమైళ్లు. జనాభా 15,611 మంది. "ది సౌండ్ అండ్ ది ఫ్యూరీ", "శాంక్చువరీ" "అబ్సాలమ్. అబ్సాలమ్.""దిఎన్ కాన్ క్విస్డ్" వంటి రచనలలో ఈ అవనిక కనపడుతుంది. ఆయన పాత్రలపోషణ అద్భుతంగా ఉంటుంది. మానవుల ప్రవర్తనకు సహకరించగల కానివత్వాలు చాలాతేలుగా ఆయన వర్ణించాడు, ఆయన వర్ణనాశక్తి అమోఘమైంది. అందువల్లనే పాఠకులు ఈ రచనలను చదువుతున్నంతసేపూ కానూ అందులో ఒకరన్న భ్రమలో ఉంటారు. 'యాక్నపటూఫా' కానివత్వం పొందినట్టు అనిపిస్తుంది అటువంటి ప్రదేశం రచయిత ఊహా సీమల్లో మాత్రమే ఉంటుందని అనుకోలేక పోతాము

ఫాక్నర్ పాత్రలలో విశ్వజనీన లక్షణాలు ఉండటమే ఇందుకు కారణం. ఆ పాత్రలలోనివారంతా మిసిసిపీ వాసు అన్నమాట నిజమే. వారిలో ఆ ప్రాంత లక్షణాలు, వాతావరణమూ కనపడతాయి అయితేనేమి మానవులుకూడా. మంచి చెడ్డల మధ్య, తప్పొప్పుల మధ్య సంఘర్షణ వారికి మిగతా మానవులది దరి పలెనే సహజ లక్షణం. రచయిత దృష్టిలో ఒక్క అమెరికన్ దక్షిణాదిమాత్రమే కాదు, సకల మానవకోటి ఉంది నిరంతర సత్యాన్వేషణ గావించే విశ్వమానవులు ఆయన దృష్టిలో మెదులుతుంటారు

"ది ఎన్ కాన్ క్విస్డ్" నవలలోని బెయర్డ్ సార్టోరిస్ తండ్రిని కాల్చి నకొడుకును చంపకపోవటంలో చూపిన సాహసం, ఈ లోకంలో, ఎందరేమను కొన్నా తాను సత్యమని, నరైనదని నమ్మిన దానికోసం నిలిచే నిజాయితీపరుల సాహసం అలానే "శాంక్చువరీ"లో పాపీయి అనే పాత్రలో కనుపించే ఏకక్ర ప్రాంతానికో పరిమితమైనగుణం కాదు అది విశ్వజనీనమైనది అట్లాగే పది లేరీ " నవలలో కామ్ అనే నీగ్రో "బిడ్డ శోకంలో ఉత్తమ మానవుని ఔచిత్యానికి దర్పణం లాగా ఉంటుంది

ఫాక్నర్ ని అర్థం చేసుకోవటం అంత సులువుకాదు పాఠకుడు కథగమనాన్ని పాత్రల లక్షణాలను, భావాలను పట్టి అనుసరించవలసినప్పుడు ఆయన కథనపద్ధతి మారుతుంది అప్పుడది సరళ కథనంగా ఉంటుంది ఆయన గద్యరచన ఎప్పుడూ సుళువుగా ఉండదు. వాక్యాలు కొండవీటి చేంతాడులాగా ఉంటాయి ఒక్కొక్కసారి అర పేజీకి ఒకటే వాక్యం ఉంటుంది అకస్మికంగాభూతభవిష్యత్తులు వక మైపోతాయి. ఇది తరచు జరుగుతుంటుంది ఉచ్ఛారణకు హెమింగ్వే గద్యంతో పోలిస్తేఇది అద్భుతమైనది ఇద్దరి భావలోనూ పటుత్వంఉంటుంది ఇది చదివినప్పుడు కలిగే అనుభూతి ఫలప్రదమైందిగా వుంటుంది.

ఫాక్నర్ ఏ తరహా వ్యక్తి? ఈయన కూడా హెమింగ్వేలాగానే పెద్దగా కదువుల్లేవు మిసిసిపీ యూనివర్సిటీలో ఏదో అప్పుడప్పుడు తరగతులకు వెళ్లుతుండేవాడు. అంతకుముందు మొదటి ప్రపంచ యుద్ధంలో కెనడా కాయల్ విమాన దళంలో పనిచేశాడు యూనివర్సిటీలో ఇంగ్లీషు పరీక్షల్లో తప్పాడు కూడా.

ఈయన 1928లో మ్యూ ఆర్లియన్స్లో ప్రసిద్ధ జాజ్ కర్త పెర్నాడ్ అండర్సన్ని కలుసుకోవటం జరిగింది. ఫాక్నర్ సాహితీ కృషి రెండు నవలలో ప్రారంభమైంది కాని ఆ రెండింటికీ అట్టే గుర్తింపు రాలేదు. తన ఉత్తమ రచనల్లో ఎక్కువ భాగం 1925-1948 సంవత్సరాలమధ్య వ్రాశాడు. అయినా 1950లో నోబెల్ బహుమానం పొందేవరకు కొద్దిమంది అమెరికన్, ఫ్రెంచి రచయితలు తప్ప ఆయన రచనల గురించి పట్టించుకొన్నవారులేరు ఈయన రచనలు చాలా గడ్డుగా ఉంటాయనీ, పదాడంబరం ఎక్కువనీ, హింసా వాదంతో నిండి ఉంటాయని అనుకునేవారు

ఈవాడు ఫాక్నర్కి గొప్పఅమెరికన్ రచయితగా పేరు వుంది. భాషా శైలి లోనూ, పాత్రసృష్టిలోనూ అందెవేసిన చేయి అని పేరు తెచ్చుకొన్నాడు ఆయన రచన రీతుల వృద్ధికి ఆయన గొప్పగా దోహదం చేశాడన్న పేరుపడ్డాడు సాంఘికశాస్త్ర రీత్యా అమెరికా దక్షిణాది స్థితిగతులను గొప్పగా వర్ణించాడన్న ప్రతీతి ఆయనకు దక్కింది. "దిటవున్" అనే రచనకు పులిట్జర్ బహుమానం వచ్చింది. ఇంకా అనేక అమెరికన్ సాహితీ బహుమానాలు ఆయనకు వచ్చాయి 19నవలలు వ్రాశాడు.వీటిలో "ది సౌండ్ అండ్ ది ఫ్యూరీ" ఉత్తమ రచన (ఫాక్నర్కి కూడా ఈ నవలా రచనలో తన శక్తివంతా ధారపోసినట్టు చెప్పుకొన్నాడొకచోట). ఇదిగాక 80 చాలా చిన్న కథలు వ్రాశాడు.

అయితే ఆయన ఎప్పుడూ కూడా "సాహితీ"పరుడు కాదు. అగ్రపుగ్రహాలు స్నేహసౌహార్దాలతో సహజీవనం నెరిపే జీవితం ఆయనకు ముఖ్యం ఆయన ఒక సరళ వ్యక్తి, తన ఇన్నభూమిని ప్రేమించిన వ్యక్తి, ఆయన రచనలలో ఈ దేశశక్తి ఉట్టిపడుతుంటుంది.

ఉదయంవేళల్లో రచనలు పొగిస్తూ మధ్యాహ్నం ఆస్తిపాస్తులు చూచుకొనే వాడు వేటకు వెళ్ళితే వారంరోజులదాకా తిరిగిరాడు ప్రచారం అంటే ఆయనకు అసహ్యం. 1962లో అస్వస్థతతో ప్రశాంతంగా కన్నుమూశాడు.

చారిత్రకప్రాముఖ్యంగల ప్రాచీన కట్టడాల రక్షణ

ప్రపంచ ప్రాచీన పాశ్చాత్య దేశంలో చారిత్రకప్రాముఖ్యంగల ఒక పట్టణంలో తెలివైన వ్యాపారస్థుడొకడు 16 వ శతాబ్దంలో నిర్మించబడి శిథిలావస్థలో వున్నఒక చతురస్ర ప్రాకారపుభవనంలో ఒక భాగాన్ని కొన్నాడట కళాప్రియుడైన స్థానిక యువరాజు ఆర్థిక సహాయంతో. వాటి వాసు శిల్పసౌందర్యాలను చాలా సుందర భవనం అదే రాజస్థానంలో ఉన్నతోద్యోగులుఎంతో విశాలమైన ఆ భవనంలోని వసతులలో నివసించారు క్రింది అంతస్థులో దుకాణాలు వుండేవి మత సంబంధమైన ఉత్సవాలూ, వీరుల మల్లయుద్ధాలు యితరపోటీలూ ఆచతురస్ర ప్రాకార భవనం మధ్యలోగల ఖాళీ ప్రదేశంలో జరిగేవి మూడు శతాబ్దాల పాటు ఆ భవనం ప్రసిద్ధి చెందింది రాను రాను ఆ ఖాళీ ప్రదేశంలో మందిరో దాళోనివసం ఏర్పాటయింది

19వ శతాబ్దంవాటికి ఆ భవనం శిథిలావస్థలోకి వచ్చింది ఆ పట్టణంలో జనాభా బాగా హెచ్చింది పట్టణం మధ్యలోవున్న ఆ శిథిల భవనాన్ని ఖరీదు చేయడంలో ఆ వ్యాపారి ఉద్దేశం ఆ భవనాన్ని పూర్తిగా వేలమట్టం గావించి మరో మహా వ్యాపారాన్ని నిర్మించి దుకాణాలకూ, వసతులకూ అద్దెచ్చి లాభం దండాలనే

ఈ విషయం గ్రహించిన పట్టణవాసులు ఒక పౌర సంఘంగా ఏర్పడి చారిత్రక ప్రాముఖ్యంగల ఆ భవనాన్ని నేలమట్టంగావించే చర్యను నిరోధించవలసిందని ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నారు పురావస్తుశాఖ పరాయంతో ఆ భవనాన్ని చారిత్రక ప్రాధాన్యంగల పాచీన కట్టడంగా పరిగణించి పరిరక్షించవలసిందనీ ప్రభుత్వంచే ఒక చట్టం చేయించారు ఆ భవనాన్ని అరిదు చేసిన వ్యాపారులకు ఆ భవనాన్ని నేలమట్టం చేయవద్దనీ చారిత్ర పునరుద్ధరించవలసిందనీ శాసీదులు పంపారు వారికి అందుకు తగు సహాయం చేశారు. ప్రాచీన శిల్పం కెడిపోకుండా మరమ్మతులు గావించారు ఖాళీ ప్రదేశంలో మొక్కలు నాటి ఉద్యానవనాన్ని తిరిగి నిర్మించారు. చివరకు యాత్రికులను ఆకర్షించడం కేంద్రమయింది ఆ భవనం

చరిత్రలో ప్రముఖ పాత్రవహించిన అలాంటి ప్రాచీన కట్టడాలు పునరుద్ధరణ విషయంలో జరిగే కృషి చరిత్రకారులకూ కళాప్రియులకూ ఎంతో హర్షదాయకం అయితేపారులే చొరవ తీసుకుని ప్రభుత్వానికి విన్నవించి ప్రాచీన చారిత్రక నిర్మాణాలను పరిరక్షించేందుకు దోహదం కూర్చడం అరుదుగా జరిగే సంఘటన మానవుని అశ్రద్ధవల్ల చారిత్రక ప్రాముఖ్యంగల నిర్మాణాలు శిథిలమై వాడనమైపోవడం విచారంకరమైన అంశం

యునైటెడ్ నేషన్స్ విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ చారిత్రక ప్రాముఖ్యంగల ప్రాచీన కట్టడాల పరిరక్షణ బాధ్యతను కూడా వహిస్తోంది

ప్రభుత్వాలూ, పురావస్తుశాఖల కృషి వ్యాపారానే యిది సాధ్యపడదు దేశ పౌరులందరూ కూడా వీటి ప్రాముఖ్యాన్ని గుర్తించి, వాటి పరిరక్షణకు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ తోడ్పడాలి

చారిత్రక ప్రాముఖ్యంగల నిర్మాణాల అంతర్జాతీయసంఘంయీ సంస్థకు యీ పనిలో సహకరిస్తుంది. ఆ సంఘంలో ప్రపంచ దేశాలలో చాలా వాటికి ప్రాతినిధ్యం వుంది చారిత్రక ప్రాముఖ్యంగల కట్టడాల సంరక్షణపట్ల ప్రజలు యితోధిక శ్రద్ధ వహించేందుకు వీలుగా అంతర్జాతీయోద్యమాన్ని నిర్వహించాలని యీ సంఘం యునైటెడ్ నేషన్సు విద్యా వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థను కోరింది. ఆ సంస్థలో సభ్యత్వంగల దేశాలకు యీ కరత్కాలంలో ప్రాచీన పట్టడాల సంరక్ష నోద్యమాన్ని నిర్వహించాలని ఆ సంస్థ సూచించింది

భారత దేశంలో యీ ఉద్యమం నవంబరు 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ జరుగుతుంది ఈ సందర్భంగా భారత పురావస్తుశాఖ అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తోంది. భారత దేశంలో చారిత్రక ప్రాముఖ్యంగల చిహ్నాలు కొలువుగావుండడంతో యీ దేశంలో యీ ఉద్యమానికి ప్రత్యేక ప్రాధాన్య ముంది.

ప్రాచీన కట్టడాలు నిర్మాణాల పరిరక్షణ విషయంలో అనేక సమస్యలు ఎదురౌతున్నాయి. కొన్ని అంతర్జాతీయవైనవి అజాగ్రత్త మూర్ఖత్వం స్థానిక భవన నిర్మాణ పద్ధతులు వాతావరణం ప్రకృతి వైపరీత్యాలు భూకంపాలు వరదలు, అగ్ని ప్రమాదాలు, కొట్లాటలు యుద్ధాలు మరికొన్ని

ప్రాచీన కట్టడాలు నిర్మాణాల పరిరక్షణ విషయంలో అనేక సమస్యలు ఎదురౌతున్నాయి. కొన్ని అంతర్జాతీయవైనవి అజాగ్రత్త మూర్ఖత్వం స్థానిక భవన నిర్మాణ పద్ధతులు వాతావరణం ప్రకృతి వైపరీత్యాలు భూకంపాలు వరదలు, అగ్ని ప్రమాదాలు, కొట్లాటలు యుద్ధాలు మరికొన్ని.

ప్రాచీన కట్టడాల సంరక్షణ పరిరక్షణలకు పదేళ్లనిశ